# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



శుక్రవారం 20 జూన్ 2025


## పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**పోరుమామిళ్ల రూరల్, జూన్ 19 ప్రభాతవార్త:**

కలసపాడు పోలీస్ స్టేషన్ లో కడప జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గురువారం ఆకస్మిక తనిఖీ పలు రికార్డులు పరిశీలన చేశారు. పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని పనితీరును జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాజేంద్రప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, ఎస్సై ఎల్ తిమోతి, కలసపాడు పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### సెట్ ఫలితాల్లో కడప విద్యార్థులకు

## రాష్ట్రస్థాయిలో 2, 4 ర్యాంకులు

**రాజంపేట జూన్19 ప్రభాతవా ర్త**

లాసెట్ ఫలితాలలో ఉమ్మడి కడప విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు. ఎంసెట్లో జిల్లా వ్యాప్తంగా పదుల సంఖ్యలో ర్యాంకులు పొందిన విద్యార్థులు అదే స్ఫూర్తితో లాసెట్లో కూడా అత్యంత మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. మండల కేంద్రమైన ఒంటిమిట్టకు చెందిన యనమల లోకేశ్వరి రాష్ట్ర స్థాయిలో రెండు సాధించి సంచలన సృష్టించారు. లోకేశ్వరి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్ సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. లోకేశ్వరి తల్లి సుధామని కూడా న్యాయవాది కావడం విశేషం. తల్లి బాటలోనే లోకేశ్వరి కూడా బాగా చదివి రెండో ర్యాంక్ సాధించింది. మరోవైపు రాయచోటికి చెందిన వి.రమేష్ రాష్ట్రస్థాయిలో 4 ర్యాంక్ సాదించాడు. జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



ఒంటిమిట్ట లోకేశ్వరి 2 ర్యాంక్ , రాయచోటి రమేష్ స్నేహితులతో సంతోషంలా

# యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం...






**కడప, జూన్ 19,ప్రభాతవార్త.**

మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే.. ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని కడప నగర పాలక సంస్థ కమీషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. యోగాంధ్ర మహోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం కడప స్టేట్ గెస్ట్ హౌస్ ఎదుట మీడియా మిత్రులతో కడప నగరపాలక సంస్థ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్యామిలీ యోగా" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలో ప్రత్యేకించి మీడియా మిత్రుల "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో నిర్వహించిన కార్యక్రమం మీడియా మిత్రుల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెరగిరీలకు చెందిన వారు హాజరై యోగాసనాలు వేయడం.. గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే వారికి యోగాపై అవగాహన, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. అవగాహన కల్పించడం జరిగిందన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న యోగా కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతకుముందు యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డీఐ పిఆర్వో పద్మజ, కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, జిల్లాకు చెందిన అన్ని మీడియా మిత్రుల కుటుంబాలు సభ్యులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్ పేరుతో విద్యార్థులను

## మాయ చేయడం తగదు

: ముందస్తు సమాచారం లేకుండా విద్యార్థుల బదిలీ



**బద్వేలు, జూన్ 19, ప్రభాతవార్త :**

బద్వేలు నియోజకవర్గం లోని అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం రంగంపల్లి కాలనీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు 3,4,5 వ తరగతులు చదువుతున్నారు. వీరిని ఎస్. వెంకటాపురం పాఠశాలకు ఐదవ తరగతి వరకు నిర్వహించి మెడల్ స్కూల్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో అధికారులు అక్కడికి బదిలీ చేశారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలు స్థానికంగానే తమ పిల్లలను ఉంచాలని కోరుతూ గురువారం ధర్నా చేశారు. ఎలాంటి స్కూల్ కమిటీలు జరగకుండా ఇష్టనుసారంగా అట్లూరు మండలం విద్యాశాఖ శాఖాధికారులు పిల్లలను మార్చడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు స్థానికంగా ఉన్న తమ పాఠశాలలోనే కొనసాగించాలని చిన్నేపల్లి గ్రామస్తులు అధికారులను వేడుకున్నారు. మోడల్ స్కూల్ పేరుతో తమ పిల్లలను ఎలాంటి వసతులు లేని చోటుకి పంపించలేమనీ జిల్లా అధికారులతో తీసుకొని మా స్కూల్ మాకు ఇక్కడే ఉండేలా చూడాలని కోరారు.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**బద్వేలు , జూన్ 19, ప్రభాతవార్త**

పేదలకు నిజమైన వరం లాంటిది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం అని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం లో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద 32 మంది లబ్ధిదారులకు రూ. 26,85,882 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాటాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపన్న హస్తం అందిస్తున్నారని, అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో సాయం అందిస్తున్నారన్నారు. కావున ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమకు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, రితేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

### రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో

# కమిటీల నియామకానికి పరిశీలకుల కసరత్తు



రాజంపేట సమావేశంలో టిడిపి పరిశీలకులు



మదనపల్లి నేతలతో సమాలోచనలు

**రాజంపేట జూన్19 ప్రభాతవార్త**

రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీ క్షేత్రస్థాయిలో కమిటీల ఏర్పాటుకు పరిశీలకులు మల్లగుల్లాలు పడుతున్నారు. నియోజకవర్గం పరిశీలకులు కమిటీల ఏర్పాటుపై ఆయా నియర్ గల నేతలతో సమావేశముతున్నారు స్థానిక నేతలతో చర్చిస్తున్నారు గ్రూపు రాజకీయాలు ఉంటే అన్ని వర్గాలతో మాట్లాడుతున్నారు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పరిశీలకులు తమ కసంతలు ప్రారంభించారు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గురువారం రాజంపేట మదనపల్లె నియోజకవర్గం పరిశీలకులు వచ్చారు మదనపల్లిలో పార్టీ పరిశీలకులుగా వెళ్ళిన రాజంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చమ్మర్తి సురేష్ రాజు స్థానిక నేతలతో చర్చించారు. అలాగే రాజంపేటలో పార్టీ పరిశీలకులుగా వచ్చిన పొద్దుటూరు చెందిన జీవీ ప్రవీణ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, గంగాధర నెల్లూరుకి చెందిన చిట్టిబాబులు వచ్చారు, స్థానిక నేతలతో మాట్లాడారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసినవారికి స్థానం ఇవ్వాలని సీనియర్ నేతలు పరిశీలకులను కోరారు. అలాగే అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇవ్వాలని పార్టీ ఉద్దేశం అని స్పష్టంగా చెప్పారు. అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం పనిచేసిన వారిని ప్రాధాన్యత ఇవ్వాలని కొందరు కోరారు. అయితే అధిష్టానం ఆదేశాలు మేరకే నడుచుకుంటామని పరిశీలకులు స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.పార్టీ సంస్థాగత ఎన్నికలపై సమాలోచనలు జరిపారు.మదనపల్లి ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే,పార్టీ ముఖ్య నాయకులతో త్రిసభ్య కమిటీ పరిశీలకులు సమావేశమయ్యారు. స్థానిక శాసనసభ్యులు షాజహాన్ భాష, మాజీ ఎమ్మెల్యే దొమ్మాలపాటి రమేష్, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఇతర ముఖ్య నేతలతో సురేష్ రాజు చర్చించడం జరిగింది. అలాగే గాలి చలపతి నాయుడు, మండల పరిశీలకులు కరణం శ్రీనివాసులు, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు చమర్తి సురేష్ రాజు మాట్లాడుతూ పార్టీ జెండా అనే ప్రధాన అజెండాగా,వ్యక్తిగత అజెండాకు పోకుండా పార్టీ కార్యకర్తలకు క్రియాశీలకమైన స్థానం కల్పించాలని కోరడం జరిగిందన్నారు.

### సికిల్ సెల్ అనీమియా పై

## ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం

అదనపు డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ .శైలజ

**రాయచోటి జూన్ 19 ప్రభాతవార్త**

సికిల్ సెల్ అనీమియా పై ప్రతీ ఒక్క పౌరుడు అవగాహన కలిగి ప్రజలు అందరు సికిల్ సెల్ అనీమియా రక్త పరీక్షలు చేయించుకోవాలని అన్నమయ్య జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శైలజ అన్నారు.ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవం జూన్ 19వ తేదీ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రం రాయచోటి లోని ఏ. పి. ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల నందు విద్యార్థుల కు సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కల్పించి కరత్రాలు పంపిణీ చెసారు మరియు రక్తపరీక్షలు 170 మందికి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శైలజ మాట్లాడుచు ఈ వ్యాధి వారస్వతంగా వచ్చే ఎర్ర రక్తకణము ల వ్యాధి. ఈ జబ్బు తల్లిదండ్రుల నుండి జన్యుపరంగా పిల్లలకు వస్తుంది అన్నారు. జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శేఖర్ మాట్లాడుచు సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి లక్షణాలు రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగు లోకి మారడం, తీవ్రమైన వళ్ళు నొప్పులు, కీళ్ళ నొప్పులు, శ్వాస తీసుకోవడం లో కష్టం, అలసట, తరచుగా వచ్చే అంటువ్యాధులు, గర్భ ధారణ సమయం లో సమస్యలు, అవయవ వైపల్యం, పెరుగుదల సమస్యలు. ఈ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతీ ఆరోగ్య కార్యకర్త దగ్గర పరీక్ష కిట్స్ అందుబాటులో ఉన్నాయి. ఒక్క చుక్క రక్తం తో పరీక్ష చేసుకోవచ్చు. సున్నా నుండి 40సంవత్సరాల లోపు గిరిజనులు పరీక్షలు చేసుకోవాలి. వ్యాధి నిర్ధారణ ఐతే హైడ్రాక్సీ యూరియా మాత్రలు తో పాటు ఫోలిక్ ఆసిడ్ మాత్రలు కూడా ఇవ్వడం జరుగుతుంది. అవసరం ఐతే రక్తం ఎక్కించాలిసి వస్తుంది. వ్యాధి యొక్క స్థాయి ని బట్టి ఎముక మజ్జ మార్చబడుతుంది అన్నారు. అనంతరం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ నినాదలు చేయిస్తూ ర్యాలీ పాఠశాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించి విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో సీక్కెల్ సెల్ అనిమియా అదనపు నోడల్ అధికారి డాక్టర్ నరేష్,యు. పి. హెచ్. సి. వైద్యులు వైద్యులు డాక్టర్ అబ్దుల్ లతీఫ్, డాక్టర్ హాజరా మరిన్,డి. పి. సి. చెన్నారెడ్డి,హెల్త్ సూపెర్వైజర్ శ్రీనివాసులు, నూరజహాన్, ఏ. ఎన్. ఎమ్ లు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# ముఠా కక్షలు మానండి

పిల్లల చదువుతో జీవితాలు మార్చుకోండి



**రాజుపాలెం, జూన్ 19,ప్రభాతవార్త.**

గ్రామాలలో ముఠా కక్షలు మానుకోవాలి పిల్లల ను మంచి చదువు లు చదివించుకొని జీవితాలు మార్చుకొని అభివృద్ధి చెందాలని రూలల్ సి ఐ బాలమద్దిలేటి తెలిపారు. మండల పరిధి లోని పగిడెల గ్రామం లో గురువారం జిల్లా ఎస్ పి ఆదేశాల తో పోలీస్ కళాజాత బృందం మేలుకొలుపు నాటకం ద్వారా ముఠా కక్షల తో జరిగే నష్టాలు, కష్టాలు, పిల్లలు భవిష్యత్ పైన ప్రభావం వంటి అంశం ను కళ్ళకు కట్టి నట్లు చూపించారు. ఈ సందర్భంగా సి. ఐ మాట్లాడుతూ ముఠా కక్షలు గొడవలు జోలికి వెళ్లరాదాని, చదువు తో అభివృద్ధి చెందాలంటే మీ పిల్లల చదువు కోసం కృషి చేయాలి అని కోరారు. ఎన్నికలు ప్రజాస్వామ్య బద్దంగా జరుపుకోవాలని వాటికోసం పంతాలు పట్టింపులకు పోరదని, స్వార్థపరుల మాటలు నమ్మి పగ, ప్రతీకారాలు పెంచుకొని దగ్గరి వారిని పగవాళ్ళుగా చూడరాదని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని జైళ్లకు వెళ్లి జీవితాలు నాశనం చేసుకోకుండా అందరు ఆలోచించాలి అని కోరారు. మేలుకొలుపు నాటకం లో చూసారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ఐ సిద్దయ్య, పోలీసులు కళాజాత బృందం వారు పాల్గొన్నారు.

### యోగాతో వెలకట్టలేని ప్రయోజనాలు పొందా..



నిత్యం యోగా చేయడం ద్వారా వెలకట్టలేని ఆరోగ్య ప్రయోజనాలు పొందాను. మనసు, శరీరాన్ని ఏకం చేసే అద్భుతమైన ప్రక్రియ ఈ యోగా. యోగ సాధన ప్రారంభించిన తర్వాత, నా శరీరం ఎంతో ఫ్లెక్సిబుల్ గా మారింది. ప్రశాంతంగా నిద్ర పోతునా. స్థిరమైన ఆలోచనలతో, సానుకూలమైన మానసిక ప్రశాంతత అందుతోంది. ఆరోగ్యంతో పాటు ఉత్సాహంగా ఇంటి పనులు ఉద్యోగ పనులు చేసుకుంటున్నా. యోగాతో మహిళలు ఎన్నో సమస్యలను అధిగమించ వచ్చనీ.. యోగ గొప్పతనం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. యోగాను తప్పనిసరిగా నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాలతో ప్రజలను ఉత్తేజపరచడం అభినందనీయం.

**హిమబిందు. యోగి వేమన యూనివర్సిటీ**

### ఉల్లాసంగా ఆడుకుంటున్నా..!..



స్కూల్లో అలసిపోకుండా ఉల్లాసంగా ఆడుకుంటున్నా. యోగాతో నాకు జ్ఞాపకశక్తి బాగా మెరుగు పడిందని భావిస్తున్నా. ప్రతిరోజు నేను ఇంట్లో మా నాన్నతో కలిసి యోగాసనాలు చేస్తాను. ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనడం పట్ల మా నాన్నగారు కూడా తన ఆనందాన్ని వెలిబుచ్చారు. ప్రజలు, పిల్లలు, మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు, గృహిణుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

**యగ్నేశ్వర్ రెడ్డి,**

**భాష్యం స్కూల్ విద్యార్థి, కడప.**

### నా మెదడు చురుగ్గా పనిచేస్తుంది..

యోగా చేయడం ద్వారా నా మెదడు చురుగ్గా పనిచేస్తోంది. పెద్దలందరితో కలిసి యోగా చేయడం ఆనందంగా ఉంది. రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండేందుకు నాకు తోడ్పడుతుంది. దీనివల్ల నా శరీరం ఎంతో ఆరోగ్యంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మా పాఠశాలలో నిర్వహించిన యోగ కాంపిటీషన్లో పాల్గొనడం వల్ల యోగ ప్రయోజనాలు తెలుసుకోవడంతో నాకు యోగాపై మరింత ఎక్కువ మక్కువ పెరిగింది.



**అక్షిత రెడ్డి, వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కడప.**

## విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి

**బద్వేల్ అర్బన్, జూన్ 19, ప్రభాత వార్త**

కడప జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం బద్వేల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బద్వేల్ రూరల్ సి.ఐ నాగభూషణ్ విద్యార్థినులకు సూచించారు. అలాగే విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బద్వేల్ అర్బన్ ఎస్.ఐ సత్యనారాయణ మాట్లాడుతూ బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని ఎస్.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపైఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ 100, రహదారి భద్రత, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థినులు పాల్గొన్నారు.

# మలేరియాపై అవగాహన



బద్వేల్, జూన్ 19. ప్రభాతవార్త

మండలం తొట్టిగరిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వనంపుల సచివాలయం నందిపల్లె గ్రామంలో మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవం సందర్భంగా మలేరియాపై అవగాహన మరియు లార్వా పరిశీలన చేయడమైనది. ఈ కార్యక్రమం హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధనరావు మాట్లాడుతూ ఇన్ఫెక్టెడ్ దోమ కుట్టిము ద్వారా వచ్చు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా మెదడు వాపు, ఫైలేరియ మొ వ్యాప్తి చెందునని, నివారణకు పరిసరాల శుభ్రము ఉంచకవాలని, దోమలు కుట్టికుండ దోమ తెరలు వాడాలని, నీళ్ల నిల్వ ఉన్న ప్రదేశం శుభ్రం మరియు ఇంట్లో వాడే వస్తువులను శుభ్రం ఉంచి, ప్రతి శుక్రవారం వారంకి ఒక సరి శుభ్రం చేసుకోని శుభ్రం గా ఉంచాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లోహెల్త్ అసిస్టెంట్ వి. జన్ధనారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్యోస్తన, ఏఎన్ఎం రమాదేవి, దీపిక ఆశలు, 104 సిబ్బంది పాలుగోన్నారు.

## యోగ చేద్దాం
## ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడుపుదాం



రామాపురం జూన్ 19. ప్రభాతవార్త

యోగాసనాలు చేసి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుదామని ఉప సర్పంచ్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణములో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది గ్రామస్తులు యోగాసనాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల శారీరకంగా మానసికంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండవచ్చు అన్నారు ఈనెల 21న ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగాంధ్ర పిలుపుతో రాష్ట్ర మొత్తం అందుకు అనుగుణంగా యోగ ట్రైనర్స్ తో శిక్షణ ఇప్పిస్తూనారు విద్యార్థులు ఉద్యోగులు యువత ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేద్దాం అన్నారు అనంతరం యోగాలో పాల్గొన్న గ్రామస్తులు ఉపాధి పనికి వెళ్లారు ఉపాధి కూలీలు సైతం యోగాలో పాల్గొనడం సంతోషాన్ని ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి విఆర్ఓ వెంకట్ సుబ్బయ్య సచివాలయ సర్వేయర్ అరుణ్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పెంచల్ రెడ్డి గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబ సభ్యుడికి న్యాయం చేయండి



తంబళ్లపల్లె జూన్ 19 ప్రభాతవార్త ః

నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా పరిశీలకులు చూడాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పరిశీలకులకు సూచించారు. గురువారం మొలకలచెరువు పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన ఆరు మండలాల పార్టీ పరిశీలకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మండలాల్లో క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించామని ఇందులో భాగంగా పార్టీ పటిష్టతకు కార్యకర్తలు ఐకమత్యంతో విభేదాలు మరిచి కలసికట్టుగా పని చేయాలని సూచించినట్లు వివరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లోని 6 మండలాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మీ నాయకత్వంపై గట్టి నమ్మకంతో పాటు భవిష్యత్తు లో తంబళ్లపల్లెను అభివృద్ధి చేసే బాధ్యత కార్యకర్తలు మీ నాయకత్వం పై ఉంచినట్లు ఆయనకు తెలిపారు. అనంతరం జేసీఆర్ మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయాలను సేకరణతో పాటు గ్రామ కమిటీ ఎన్నికలలో ప్రతి ఒక్కరిని సమన్వయపరిచి భవిష్యత్తులో మరిన్ని పదవులు ప్రతి ఒక్కరికి దక్కుతాయని వారికి హామీ ఇవ్వాలని సూచించారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యుడు నిరాశ చెందాల్సిన పనిలేదని ప్రతి ఒక్కరికి న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. మండలాలలో కార్యకర్తల అభిప్రాయ సేకరణ త్వరగా పూర్తి చేయాలని ఈ నెల 23న మండల కమిటీ ఏర్పాటు అందరి ఆమోదయోగ్యమైన నాయకులకు కమిటీలో చోటు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో తంబళ్లపల్లె పెతేరు ప్రాజెక్ట్ చైర్మన్ కొటాల శివకుమార్, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసిధర్ నాయుడు, ఆరు మండలాల పరిశీలకులు, పార్టీ క్రియాశీలక నాయకులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ చెక్కు తల్లికి అందజేత

పీలేరు, జూన్ 19, ప్రభాతవార్త:

హెరిటేజ్ ఫుడ్స్ ప్లాంట్‌లో ఉద్యోగిగా విధులు నిర్వహించిన మధురి తేజేష్ ఆకస్మిక మరణంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో గురువారం హెరిటేజ్ ఫుడ్స్ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన గ్రూప్ మెడిక్లయిమ్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా మంజూరైన రూ. 23,61,000/ విలువైన ఇన్సూరెన్స్ చెక్కును, మధురి తేజేష్ తల్లి శ్రీమతి ఎం. గీత గారికి హెరిటేజ్ ఫుడ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాంబమూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ తన ఉద్యోగుల సామాజిక భద్రతకు గట్టి కట్టుబాటుతో ముందుకు సాగుతోంది. ఉద్యోగుల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత. ఇటువంటి కష్టకాలాల్లో సంస్థ నుండి అన్ని విధాలా మద్దతు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ హెడ్ గోపాలకృష్ణ, రీజనల్ హెడ్ సర్వోత్తమ్ రెడ్డి, ఏరియా మేనేజర్ ఆదినారాయణ, టెక్నో సర్వో ఇంచార్జి రామకృష్ణ, పీలేరు హెరిటేజ్ డెయిరీ మేనేజర్ శివశంకర్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంఘటన ఉద్యోగుల్లో ఆవేదనను కలిగించినప్పటికీ, సంస్థ అందించిన ఆర్థిక సహాయంతో వారి కుటుంబానికి కొంత ఆదరణ లభించింది. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం అమలుచేస్తూ, ఉద్యోగులకు మద్దతుగా నిలుస్తోందన్నారు.




చెక్కును అందజేస్తున్న దృశ్యం

# యోగా నిత్య జీవితంలో ఓ భాగం కావాలి

మదనపల్లె, జూన్ 19 ప్రభాతవార్త :

యోగా జిల్లా ప్రజల నిత్య జీవితంలో ఓ భాగం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. యోగాంధ్ర 2025 జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రముఖ వేసవి విడిది అయిన హార్సిలీహిల్స్‌లో పర్యాటక శాఖ, జిల్లా యాంత్రంగం ఆధ్వర్యంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎతైన ప్రాంతమైన హార్సిలీహిల్స్‌లో సుమారు 1000మందితో యోగా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమం మదనపల్లెలో మొదలుపెట్టి చివరగా పర్యాటక ప్రాంతమైన హార్సిలీహిల్స్‌లో జరపడం జరిగిందన్నారు. 21న జిల్లా కేంద్రమైన రాయచోటిలో 5వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులు విశాఖపట్టణంలో యోగా రోజు సందర్భంగా 5లక్షల మందితో యోగా నిర్వహించనున్నారన్నారు. యోగా వల్ల ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని, దీని ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక పరిణితి సాధించవచ్చునన్నారు. ఉదయం 7గంటలకు ప్రారంభమయ్యే యోగాకు ముందుగా సాంస్కృతికి కార్యక్రమాలు అలరింపచేశాయి. 40నిమిషాలు పాటు యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శన్ రాజేంద్రన్, మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, డిఆర్‌డిఏ పీడి సత్యనారాయణ, ఏడి సర్వేయర్ భరత్‌కుమార్, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, తహాశీల్దార్ బావాజాన్, ఎంపిడిఓ క్రిష్ణవేణి, ఎంఈఓ రెడ్డిశేఖర్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



యోగా నిర్వహిస్తున్న దృశ్యం

# నవోదయం 2.0ను పకడ్బందీగా అమలు చేయాలి

మదనపల్లి క్రైమ్, జూన్ 19 ప్రభాతవార్త.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం టు ఓ కార్యక్రమంలో పర్కట్బల్లిగా అమలు చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ సూచించారు. గురువారం మదనపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్, జిల్లా సూపరింటెంట్ మధుసూదన్ ఆధ్వర్యంలో నవోదయం 2.0 మార్గదర్శకాలను సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాను నాటుతార రహితంగా మార్చేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిఘా చర్యలు పటిష్టం చేస్తూ, ప్రత్యామ్ మాయ జీవనోపాధి కల్పనపై సిబ్బందితో చర్చించారు. పాత నేరస్తులు అనుమానితులపై బైండోవర్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. బెల్లం సరఫరాదారులపై నిఘా ఏర్పాటు చేయడం, గతంలో సారావిక్రయాలు జరిగిన ప్రాంతాలను ఏ బీ సీ కేటగిరీలుగా గుర్తించి నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, నాటు సారా పట్టుబడిన కేసుల్లో పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి, తయారీ నుంచి విక్రయం వరకు ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయాలన్నారు. అవసరమైతే పీడీ యాక్టు నమోదు చేయడానికి కూడా సిద్ధంగా ఉండాలని సూచించారు. నవోదయం 2.0 మదనపల్లి డివిజన్లో మంచి పురోగతి సాధించడం అభినందనీయమన్నారు. నవోదయం ప్రారంభమైన పటి నుంచి మదనపల్లి డివిజన్లో 184 కేసులు నమోదు చేసి, 144 మంది ముద్దాయిలను అరెస్ట్ చేశామన్నారు. 1047 లీటర్ల నాటుసారా, 420 కిలోల బెల్లం, మరియు 7 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు . అలాగే 34,635 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. మదనపల్లి డివిజన్ పరిధిలోని 58 ఐడీ (ఇల్లీగల్ డిస్టిలేషన్) గ్రామాలుగా గుర్తించిన వాటిలో 32 గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా ప్రకటించారు. 450 మందిని బైండోవర్ చేశారు. బైండోవర్ అయిన వారిలో 35 మంది నిబంధనలను ఉల్లంఘించగా, వారి వద్ద నుంచి రూ. 1,90,000/ ను ప్రభుత్వానికి జమ చేశారు. పకడ్బందీ చర్యలతో అన్నమయ్య జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యం నెరవేరుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై, సమాచారాన్ని అందించి, జిల్లాను నాటుసారా రహితంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ జోగేంద్ర, మదనపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ భీమ లింగ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



### ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందించాలంటే
# ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యం





బద్వేలు అర్బన్ ,జూన్ 19, ప్రభాత వార్త:

ప్రధానోపాధ్యాయుడు షామీర్ హుస్సేన్..బద్వేల్ ప్రభాతవార్త.. నాడు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే నాడు ఐఏఎస్ ఐపీఎస్ అధికారులే నిదర్శనంఅని అదేవిధంగా ప్రస్తుతం హంగు ఆర్భాటాల కోసమే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను విస్మరించి ప్రైవేటు విద్యాసంస్థలు లలో చేర్పించడం పరిపాటిగా మారిందిఅని చెన్నంపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు షామీర్ హుస్సేన్ అన్నారు. పాఠశాల ప్రారంభమైన సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీ వాసవి క్లబ్ వనితా క్లబ్ , ప్రముఖ వస్త్రవ్యాపారి ముచ్చర్ల సుధాకర్ ఆధ్వర్యంలో గురువారం బెంగళూరు పట్టణానికి చెందిన తిరుమల ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు ఉచితంగాపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు షా మీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లోఎక్కువ శాతం తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యా సంస్థలు వారి చేసే హడావిడి కి ఆకర్షితులై లక్షలాది రూపాయలు చెల్లించి ప్రభుత్వ పాఠశాలలో చదివించేందుకు ఆసక్తి చూపకపోవడం మా పిల్లలు కార్పొరేట్ పాఠశాలల నందు ఫలానా పాఠశాలలో చదివిస్తున్నామని గొప్పలు చెప్పేందుకే ఇష్టపడుతున్నారుఅన్నారు. రాష్ట్రప్రభుత్వం మంచి ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులను నియమించి ఉన్నత విలువలతో కూడినవిద్యా బోధన చేస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఇష్టపడకపోవడం చాలా బాధాకరమన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల వారైతే వారికి నచ్చిన చోట పాఠశాలను ఏర్పాటు చేసి అధిక ఫీజులు వసూలు చేసి విద్యను అందిస్తున్నారని అదేరాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో 30 మంది విద్యార్థులు ఉన్న వారికి విద్యను అందించేందుకు వారికి అధిక డబ్బులు ఖర్చు కాకుండా విద్యార్థుల తండ్రుల కోరిన చోటే ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యానందిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థితల్లి దండ్రులు ఆర్థికంగా భారం కాకూడదని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండేందుకు చిన్నతనము నుండి ఆంగ్ల భాషను అందించింది ప్రత్యేక రూపకల్పన చేశారన్నారు. ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కొరకు ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు వారు వేసుకునేందుకు యూనిఫామ్ బట్టలు, బూట్లు, బెల్ట్ తదితర సామాగ్రిని ఉచితంగానే అందజేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నారని విద్యార్థుల తల్లి దండ్రులు గ్రహించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి చిన్నారులు ఉజ్వల భవిష్యత్తు పెంపొంది చ్చేదుకు కృషి చేయాలన్నారు. ఎక్కువ శాతం విద్యార్థులకు ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందించాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమని ఆయన తెలిపారు. నిదర్శనం పూర్వము ప్రభుత్వ పాఠశాలలోనే మేము విద్యను అభ్యసించి నేడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు చేపట్టి విద్యార్థి దశ నుంచి మన సంస్కృతి సాంప్రదాయాలను వివరిస్తూ ఉన్నత ఉన్నతతో కూడిన విద్యను అందజేయడం మేము చేసుకున్న పురజన్మ సుకృతమని ఆయన ఈ సందర్భంగా అనంతరం ప్రముఖ వస్త్రా వ్యాపారి ముచ్చర్ల సుధాకర్ చిన్నారులకు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగ పార్వతి, శారదా దేవి, లక్ష్మీ నరసయ్య, పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నఆయాలు. వార్త సర్కులేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, శ్రీ వాసవి క్లబ్ అధ్యక్షుడు సిద్దయ్య, వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ,చాటకొండ వెంకటసుబ్బయ్య మాజీ అధ్యక్షులు భార్గవ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శేష వాహనంలో శ్రీనివాసులు

బద్వేల్ అర్బన్ ,జూన్ 19, ప్రభాతవార్త

పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి తహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు గురువారం సాయంత్రం శేష వాహనం పైన పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం ద్వజారోహణం, దేవతా హ్వానము, మహా కుంభ ఆరాధన, చతుర్దన అర్చన ,తీర్థ ప్రసాద వినియోగాలు అలాగే సాయంత్రం స్వామివారికి శేష వాహన సేవ నిర్వహించారు. స్వామివారి మెరమణి వెంబడి శ్రీకృష్ణ కోలాటం మాస్టర్ వెంకీ వారి బృందంచె కోలాటం సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు, స్వామివారికి అడుగడుగున భక్తులు మంచినీరు వారు పోసి కాయ కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు, స్వామివారి బ్రహ్మోత్సవాల భక్తులకు ఎటువంటి ఆటంకాల కలగకుండా ఆలయ నిర్వాహకులు వ్నల్ల కొండు వెంకటరమణ, సెక్రటరీ అంకయ్య, పెంచల్ రెడ్డి, సిద్దయ్య, గంగిరెడ్డి బండారు సురేష్ బాబు రమణయ్య, నారాయణ, పతి హరీష్, భార్గవ్ తోపాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేయడం జరిగింది.






## ఎన్.ఏ.బి.ఎల్ అక్రెడిటేషన్‌పై అవగాహన



కలికిరి, జూన్ 19 ప్రభాతవార్త:

జవాహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, కలికిరి క్యాంపస్ లోని సివిల్ ఇంజినీరింగ్ మరియు ఫుడ్ టెక్నాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం "ఎన్.ఏ.బి.ఎల్ అక్రెడిటేషన్‌పై అవగాహన కార్యక్రమం" నిర్వహించబడింది. ప్రయోగశాలల నాణ్యత ప్రమాణాలపై విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు లోతుగా అవగాహన పొందేలా ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఈ కార్యక్రమానికి నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ లాబొరేటరీస్ కు చెందిన ప్రముఖ అధికారులు ముఖ్య వక్తులుగా హాజరయ్యారు. శ్రీకాంత్.ఆర్ - డైరెక్టర్, ఎన్.ఏ.బి.ఎల్, శ్రీరామ్ పిన్నమరాజు - అసిస్టెంట్ డైరెక్టర్, ఎన్.ఏ.బి.ఎల్, సంగవీ.వి - ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎన్.ఏ.బి.ఎల్ ఈ ముగ్గురు వక్తులు ఎన్.ఏ.బి.ఎల్ అక్రెడిటేషన్ యొక్క ప్రాధాన్యత, ప్రయోగశాలల నాణ్యత నియంత్రణలో దీని పాత్ర, ఎన్.ఏ.బి.ఎల్ ప్రమాణాలు పాటించడం వల్ల పరిశోధనా, పరిశ్రమ మరియు విద్యా రంగాలకు కలిగే లాభాల గురించి విపులంగా ప్రసంగించారు. ఎన్.ఏ.బి.ఎల్ ప్రమాణాలతో నిర్వహించబడే ప్రయోగశాలలు అంతర్జాతీయ ప్రమాణాలకు సమానంగా ఉండేలా చేయడం ద్వారా విశ్వసనీయత పెరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి పలు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరై, తమ సందేహాలను వక్తలతో చర్చించారు. పాల్గొన్న వారు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోగశాల నిర్వహణకు సంబంధించి ఎన్.ఏ.బి.ఎల్ ప్రమాణాలపై స్పష్టత పొందినట్లు తెలిపారు. కార్యక్రమానికి జేఎన్‌టీయూ కలికిరి వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ త్యాగరాజన్ అధ్యక్షత వహించారు. అలాగే సివిల్ విభాగాధిపతి ప్రొఫెసర్ డి.నీరజ, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ఎన్.విజయలక్ష్మి ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమల నిపుణులు, అలాగే టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది విద్యా రంగంలో నాణ్యతా ప్రమాణాలపై అవగాహన పెంచే దిశగా తీసుకున్న కీలకమైన అడుగుగా భావించబడింది.

## యోగాకు హాజరై ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోండి

ప్రొద్దుటూరు జూన్ 19 ప్రభాతవార్త



ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రొద్దుటూరు పట్టణంలో మూడు ప్రాంతాలలో నిర్వహించే యోగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 21 శనివారం ఉదయం 6:30 నుండి 8 గంటల వరకు ప్రొద్దుటూరు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం, అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ మైదానం, నామా ఎరుకలయ్య ఆశ్రమం లలో యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు కావున ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజలు తప్పకుండా ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు అలాగే కూటమి పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉదయమే టిటిడి కళ్యాణ మండపం చేరుకోవాలని పిలుపునిచ్చారు.

### ఏపీ లాసెట్ ప్రవేశ పరీక్షలో
## ప్రధమ ర్యాంకు సాధించిన గిరీష్మ
### పీలేరు విద్యార్థినికి రాష్ట్ర ప్రధమ ర్యాంకు



పీలేరు జూన్ 19 ప్రభాతవార్త ;

ఏపీ లా సెట్ 2025 ప్రవేశ పరీక్షలో పీలేరుకు చెందిన పల్లపు గిరీష్మ రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించింది. పీలేరులో న్యాయవాదిగా పనిచేస్తున్న ముదుపులు వేముల రాయలవారిపల్లెకు చెందిన పల్లపు జయశంకర్ కుమార్తె అయిన గిరీష్మ పీలేరు లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సీఈసీ గ్రూపులో ఇంటర్ అభ్యసించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు వెలువరించిన లాసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో 107 మార్కులు సాధించి ఆమె ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన గిరీష్మ ఇంటిలో ఆమె తల్లిదండ్రులు, బంధువులు, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

## జిల్లా ఎస్పీని సన్మానించిన సర్పంచ్



జిల్లా ఎస్పీని కలిసిన యనమల సుధాకర్

పోరుమామిళ్ల రూరల్, జూన్ 19 ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ని గురువారం సందర్శించిన సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి పోరుమామిళ్ల పరిస్థితులను వివరించారు. మహానాడు కార్యక్రమాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగిందని గుర్తు చేశారు. మైదుకూరు డిఎస్పీ అశోక్ కుమార్ పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి వచ్చిన తర్వాత సర్కిల్ పరిధిలో ప్రశాంతంగా ఉందని ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసులు గా విధి నిర్వహణ చాలా బాగా చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదులకు భూమిపూజ

దువ్వూరు, జూన్ 19, ప్రభాతవార్త:



దువ్వూరుకు సమీపంలోని పుల్లారెడ్డి పేట వద్ద గల కస్తూరిబా బాలికల పాఠశాల నందు అదనపు తరగతి గదులకు గురువారం మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి భూమిపూజ నిర్వహించారు. అలాగే కాంక్రీట్ పనులు కూడ ప్రారంభించారు. ఇటీవల ప్రభుత్వం కస్తూరిబా బాలికల పాఠశాల యందు అదనంగా ఇంటర్ మీడియట్ తరగతులను ప్రారంభించింది. అందుకు అనుగుణంగా తరగతి గదులు అవసరం అయినందున కస్తూరిబా పాఠశాలకు 1కోటి 20లక్షల రూపాయలు నిధులు కేటియించింది. వాటిలో భాగంగా తరగతి గదులకు భూమిపూజ చేసి పనులను ప్రారభించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.